క్లుప్తంగా

## ఓర్పు, సహనానికి ప్రతీక రంజాన్



కోసూరి వారి వీధిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజులని, ఓర్పు, సహనానికి ప్రతీకగా రంజాన్ ఉపవాసాల పండుగ నిలుస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. స్థానిక కోసూరు వారి వీధిలోని మసీదు వద్ద వైద్యులు బిలాల్ ఇఫ్తార్ విందును శుక్రవారం ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన పీవీఎల్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఆకివీడు ప్రాంతంలోని ప్రజలు జీవిస్తున్నారని చెప్పారు. అనంతరం పీవీఎల్‌ను ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మదనీ, బిలాల్ సత్కరించారు.

## ఔషధాల ధరల తగ్గింపుపై తనిఖీలు చేయాలి



బొబ్బిలి బంగారయ్య

ఆకివీడు: కేంద్ర ప్రభుత్వం అత్యవసర మందుల ధరల్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుందని, దానిపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు, విజిలెన్స్ అధికారులు తక్షణ తనిఖీలు నిర్వహించాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ 840 అత్యవసర మందుల జాబితాలో 651 మందులకు 7 శాతం ధరలను ఏప్రిల్ 1 నుంచి తగ్గించిందని చెప్పారు. మందుల షాపుల యజమానులు మాత్రం పాత ధరలకే మందుల్ని విక్రయిస్తూ వినియోగదారుల్ని దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గుండెపోటు, బీపీ, సుగర్, పక్షవాతం, కాలేయం వంటి పలు అత్యవసర మందుల ధరలను తగ్గించిందని చెప్పారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమణరావు

సాక్షి, భీమవరం: భీమవరం బార్ అసోసియేషన్‌కు గురువారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో మొగ్గళ్ల రమణరావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు యేలేటి యోహాన్ (న్యూటన్)పై రమణరావు 148 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి మాగంటి శివకృష్ణ ప్రకటించారు. అసోసియేషన్ కార్యదర్శిగా పాకా రమేష్‌బాబు, సంయుక్త కార్యదర్శి మేకా శివప్రసాద్, ఉపాధ్యక్షుడిగా బంటుమిల్లి కృష్ణ, కోశాధికారిగా బి.అశోక్, లైబ్రేరియన్ సెక్రటరీగా బీఎస్ఎస్‌వీ రామ్మూర్తి ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన మొగ్గళ్ల వెంకట రమణారావుకు శృంగవృక్షం గ్రామ అభివృద్ధి కమిటీ అభినందనలు తెలిపింది. శుక్రవారం ఆయన నందమూరి గరువులోని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఉండి: మండలంలోని పెదపుల్లేరు గ్రామంలో శుక్రవారం ఉదయం ద్విచక్రవాహనం, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు గాయాలపాలయ్యాడు. ఈ ప్రమాదంపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాళ్ల మండలం సీసలి గ్రామానికి చెందిన మినముల ధర్మరాజు అనే వ్యక్తి ఉండి మండలం అర్తమూరులో ఆక్వా చెరువులపై పని చేస్తున్నాడు. అక్కడికి వెళ్లేందుకు గాను అతను తన ద్విచక్రవాహనంపై బయలుదేరి పెదపుల్లేరుకు రాగానే ఉండి వైపు నుంచి వస్తున్న ఆటో అతనిని ఎదురుగా ఢీ కొట్టడంతో అతని కుడి కాలు విరిగింది. దీంతో అతను భీమవరం ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు ఎస్సై కె.గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**మోటారు సైకిల్ అదృశ్యం**

స్థానిక రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ చేసిన మోటారు సైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారని బీర ఇమాన్యుయేల్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు.ఉండి మండలం గోరింతోటకు చెందిన ఇమాన్యుయేల్ 2021 డిసెంబర్ 10న విజయవాడ వెళ్లేందుకు మోటారు సైకిల్‌ను స్టేషన్ ఎదుట పార్కింగ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారెడ్డి చెప్పారు.

## చర్చి నిర్మాణ పనులు అడ్డుకున్న అధికారులు

ఉండి: గత కొంతకాలంగా ఉండి మండలం చెరుకువాడలో చర్చి నిర్మాణం విషయంలో స్థానికుల అభ్యంతరాల వల్ల జరుగుతున్న గొడవపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్చి నిర్మాణ పనులను అధికారులు అడ్డుకున్నారు. శుక్రవారం రాత్రి చెరుకువాడలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీఓ సూచనలతో పొక్లెయినర్ సహాయంతో చర్చి స్లాబ్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన సెంట్రింగ్‌ను అధికారులు స్వల్పంగా తొలగించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆకివీడు రూరల్ సీఐ గీతాకృష్ణ తెలిపారు. ఆర్ఐ వి.ఆంజనేయులు, ఎస్సై కె.గంగాధరరావు పాల్గొన్నారు.

# పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



మెంటేవారితోటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): రాష్ట్రంలోని పేద,మధ్య తరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మెంటే వారి తోటలో 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించి ఇంటింటికి తిరిగారు. ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, మరోపక్క ప్రభుత్వపరంగా ప్రజలు ఇంకా ఏ ఏ పథకాలు ఆశిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల ఫోనులపై, ఇంటికి జగనన్న మా భవిష్యత్–మా నామ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో పేదలకు మేలు జరగలేదని అంతా అక్రమాలు, అవినీతి, దోపిడి జరిగిందని ప్రస్తుతం ప్రజారంజక పాలనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని అది తట్టుకోలేక జగన్‌పై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గూడూరి ఉమా బాల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పట్టణ పార్టీ కన్వీనర్ తోట భోగయ్య, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, ముత్యాల రామారావు, రామిశెట్టి జయ సూర్య, మద్దాల సత్య నారాయణ, గూడూరి ఓంకార్ పాల్గొన్నారు.

**14 రోజుల పాటు జగనన్నే మా భవిష్యత్**

సాక్షి, భీమవరం: ప్రజల కోసమే 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతికి, వారి శ్రేయస్సుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు 14 రోజులపాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటుగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటామని అన్నారు. సమావేశంలో కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, మాజీ చైర్మన్ ఏఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, కోడె యుగంధర్, నల్లం రాంబాబు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, గూడూరి ఉమాబాల, కామన నాగేశ్వరరావు, రేవూరి గొగురాజు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సబ్సిడీలో ఇచ్చిన ట్రాక్టర్‌పై ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**సీఎం జగన్‌కు రైతులపై అపార ప్రేమ..**

సాక్షి, భీమవరం: రైతులు అంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అపార ప్రేమ అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలానికి సంబంధించి రైతులకు సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను భీమవరం మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై రూ.25 లక్షలు విలువ చేసే వరి కోత యంత్రం, రూ.29,75,660 విలువ చేసే నాలుగు మహీంద్ర-575 పెద్ద ట్రాక్టర్లు, రూ 28 లక్షలు విలువ చేసే 14 పవర్ టిల్లర్లు,రూ 52 వేలు విలువచేసే 10 స్ప్రేయర్ బ్యాటరీ, రూ 11 ,800 విలువ చేసే రెండు స్ట్రోక్ పవర్ స్ప్రేయర్ పనిముట్లు రైతులకు పంపిణీ చేశామన్నారు. వీటి విలువ మొత్తం రూ.83,39,460 కాగా, సబ్సిడీగా రూ.30,73,520 వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, వీరవాసరం మండలం వ్యవసాయ శాఖ అడ్వైజరీ బోర్డ్ కమిటీ చైర్మన్ గొలగాని సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏడీ నారాయణరావు, ఏవో గీతా దేవి, వీరవాసరం మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, మండల జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, పోలిశెట్టి దాసు, కామన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జగనన్నతోనే బంగారు భవిష్యత్



ఆకివీడు సాలిపేటలో సర్వే తీరును పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



పెదఅమిరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న పీవీఎల్

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: జగనన్నతోనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ వస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం స్థానిక సాలిపేట, వెలంపేట, సిద్ధాపురం గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గృహసారథులతో ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మమేకమై వారి స్పందనను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణ కుమారి, శిరపు శ్రీనివాస్, అంబటి రమేష్, మోరా జ్యోతి, ఎండీ.మదనీ, హుస్సేన్, గుండా సుందరరామనాయుడు పాల్గొన్నారు.

**85% కుటుంబాలకు ప్రభుత్వ లబ్ధి**

కాళ్ల: రాష్ట్రంలో నూటికి 85 శాతం ఇళ్లకు ఏదో రూపేణా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. మండలంలోని పెదఅమిరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సామాన్యులకు సంక్షేమ పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీ సిఫార్సులతో లంచాలు ఇస్తేనే వచ్చేవన్నారు. కానీ నేడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వారి ఖాతాల్లో నేరుగా సంక్షేమ పథకాలు జమవుతున్నాయని తెలిపారు. అనంతరం పెదఅమిరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో ఆకివీడు నగర పంచాయతీ చైర్ పర్సన్ జామి హైమావతి, కాళ్ళ, ఆకివీడు, ఉండి జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, వేగేశ్న వెంకట రాజు, రణస్థుల మహంకాళి, ఎంపీపీలు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, భూపతిరాజు చంటిరాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, పెద అమిరం గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కోపల్లె,కాళ్ల, ఆకివీడు సొసైటీల అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, సుంకర భోగేశ్వరరావు, కేశిరెడ్డి మురళీ, కాళ్ల, ఉండి మండలాల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు గణేశ్న రాంబాబు, పీవీఆర్కే ఆంజనేయరాజు, సర్పంచ్ల ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, జవ్వాది సత్యనారాయణ, బొత్స అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# చర్చిల వద్ద గుడ్ ఫ్రైడే సందడి



ఆకివీడు జాతీయ రహదారిపై శిలువ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం



ఎన్నార్పీ అగ్రహారం ట్రినిటీ లూథరన్ చర్చ్ గుడ్‌ఫ్రైడే ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

ఉండి: క్రైస్తవులు పవిత్రంగా భావించే గుడ్‌ఫ్రైడేను మండలంలోని ఘనంగా జరుపుకున్నారు. లూథరన్,బాప్టిస్ట్ తదితర చర్చిల్లో శుక్రవారం ఉదయం నుంచి విశ్వాసులతో కిటకిటలాడాయి. ఎన్నార్పీ అగ్రహారం ట్రినిటీ లూథరన్ చర్చిలో సంఘ సీఆర్ పి.కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడ్‌ఫ్రైడే పార్థనా కార్యక్రమాలను పాస్టర్ వి.నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యప్రసంగీకుడు బ్రదర్ పీ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ పాపం అనేది మనిషిని నాశనం చేస్తుందన్నారు. కార్యక్రమంలో శ్యాంబాబు, అమృతరావు, శేఖర్, స్వరూఫ్ కుమార్, కార్యదర్శి ఎం.అనిల్, పీసీసీ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**ఆకివీడులో..**

ఆకివీడు: గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక పెదపేటలోని సీబీసీఎన్‌సీ టౌన్‌చర్చి ప్రతినిధి గూడపాటి జోసఫ్ రాజు మాట్లాడుతూ శిలువలో ఏసు క్రీస్తు ఏడు మాటలు చెప్పారని అన్నారు. అజ్జమూరు గరువులోని ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో జాతీయరహదారిపై శిలువ యాత్ర నిర్వహించారు.

**కాళ్లలో..**

కాళ్ల: మండలంలో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏలూరుపాడు సీఎస్ఐ చర్చిలో, పెదమిరం, కాళ్ల, బొండాడ, కాళ్లకూరు, జక్కరం, సీసలి తదితర గ్రామాల్లో చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**భీమవరంలో..**

సాక్షి, భీమవరం: పట్టణంలోని చర్చిల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక బేతని చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాస్టర్ యు.పుష్పరాజు మాట్లాడుతూ మనుషులు చేసిన పాపం కోసం ఏసుక్రీస్తు శిలువ మరణం పొందారని అన్నారు. డాక్టర్ పట్టా దేవ రాజ్, పి.సుదర్శన్ కుమార్, డి.జె.హెరాల్డ్, పి.జె కెనడీ పాల్గొన్నారు.

**భీమవరం మండలంలో**

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్ప, దిరుసుమర్రు, అనాకోడేరు, కొమరాడ, వెంప, పెద గరువు, తుందుర్రు తదితర గ్రామాలలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు దేవాలయాలలో క్రైస్తవ విశ్వాసులు కన్నీటి ప్రార్థనలు చేసి ఏసు క్రీస్తు శిలువను మోస్తూ ర్యాలీ నిర్వహించారు.

**పాలకోడేరులో..**

పాలకోడేరు: మోగల్లు సెయింట్ పాల్స్ లోథన చర్చలో గుడ్ ఫ్రైడే వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో వై.జయరాజు, సీహెచ్ జయంతి ప్రసాద్, వై.జార్జి ముల్లర్, రాజశేఖర్, గోపే సాల్మన్ రాజుఎం. వెంకటరావు, సీహెచ్ రత్న రాజు పాల్గొన్నారు.

## మధుర ఘట్టాలపై హరికథ సప్తాహం



హరికథ సప్తాహం దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక త్యాగరాజ భవనంలో చెరుకువాడ సోదరుల నిర్వహణలో హరికథ సప్తహ మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. సీతారామ కళ్యాణం మధుర ఘట్టాలపై రాష్ట్రంలోనే పేరుగాంచిన హరికథ భాగవతరాణి కె.శారదా (తాడేపల్లిగూడెం) రాగ తాళ నాట్య అంశాలతో శ్రోతులను ఉర్రూతలూగించారు. 'విశ్వామిత్రుడు దశరథ మహారాజు దగ్గరకు రావడం యజ్ఞయాగాలు చేస్తున్నాము .. నీ కుమారుడు రాముడు .. నాకు కావాలి .. యజ్ఞ రక్షణకు మీ రాముడు తప్ప మరొకరు లేరని కోరడం దశరథుడు కుప్పకులడం విశ్వామిత్రుడు కోపంగా వెళ్లడం' వంటి ఘట్టాలు అద్భుతంగా చేసి అందరినీ ఆకట్టుకున్నారు. సహ వాయిద్యకులుగా ఎం.నాగధరుడు (తెనాలి), మృదంగంతో శ్రీదక్షిణ మూర్తి( విజయవాడ) వయోలిన్‌తో సహకరించారు.

## హెల్మెట్ ధారణ తప్పనిసరి



హెల్మెట్ ధరించిన వాహనదారుడికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

వీరవాసరం: రోడ్డు ప్రమాద నివారణకు సమాజంలో ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్ తెలిపారు. వీరవాసరం తూర్పు చెరువు సెంటర్లో గురువారం నిర్వహించిన హెల్మెట్ ధారణ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత సూచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. మోటర్ బైక్ పై వెళ్లేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లే సమయంలో సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. పోలీసులు, ప్రజల మధ్య స్నేహ సంబంధాలను ఉండేలా పరస్పర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి వస్తున్న ప్రయాణికులకు ఎస్పీ రవిప్రకాష్ గులాబీ పూలను ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో వీరవాసరం ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు

ఆకివీడు: మండలంలోని దుంపగడప గ్రామానికి చెందిన ముదపాక సాయికుమార్ ఈ నెల 4 నుంచి కన్పించడంలేదని అతని భార్య శిరీషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.రాజారెడ్డి చెప్పారు. ఉదయం 11 గంటల సమయంలో అతని స్నేహితుడికి మోటారు సైకిల్ ఇచ్చి వస్తానని చెప్పి తిరిగిరాలేదని, బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకోడేరు: విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం కొండేపూడి, వేంద్ర, వేంద్ర అగ్రహారం తదితర గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



డాక్టర్ వేగిరాజు సోమరాజును సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ వేగిరాజు సోమరాజును శ్రీవిజ్ఞానవేదిక, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్యం హాస్పటల్లో సత్కరించారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదని, ప్రకృతిని ఆస్వాదించుకోవడం మనిషి ధర్మమని, నిర్లక్ష్య ధోరణితో అనేక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రపంచ వైద్య శాస్త్ర పరిశోధకులు డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జయంతిని ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగిన విషయమని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందమూరి రాజేష్, న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాస్‌లు మాట్లాడారు. అనంతరం సోమరాజును సత్కరించారు.

## సర్పంచ్‌పై కేసు నమోదు

ఉండి: మండలంలోని ఉప్పులూరు గ్రామ సర్పంచ్ యర్రా దుర్గారావు అతని అనుచరుడు గంధం బద్రీపై ఉండి పోలీసులు కేసు నమోదు శారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దానేటి జ్యోతి అనే మహిళ ప్రస్తుత గ్రామ సర్పంచ్ అయిన దుర్గారావుకు 2021లో రూ.5 లక్షలు అప్పుగా ఇచ్చింది. కొద్దికాలం తరువాత తీసుకున్న అప్పులో రూ.2 లక్షలు తిరిగి ఇచ్చారు.అయితే మిగిలిన సొమ్ము తిరిగి ఇవ్వమని గురువారం అడిగితే సదరు సర్పంచ్, అతని అనుచరుడు ఆమెపై దాడి చేయడంతో ఆమె భీమవరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందింది. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్సై కె.గంగాధరరావు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షేమంలో సీఎం జగన్‌ది చెరగని ముద్ర



దొంగపిండిలో సర్వే చేసి, లబ్ధిదారులకు పత్రాలు ఇస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వేంద్రలో ఇంటింటికీ తిరుగుతున్న ఎంపీపీ చంటిరాజు

భీమవరం అర్బన్: రాష్ట్రంలో సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెరగని ముద్ర వేశారని వైస్ ఎంపీపీ తిరుమాని గంగాభవానీ అన్నారు. భీమవరం మండలంలోని దొంగపిండి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ తిరుమాని గంగాభవానీ మాట్లాడుతూ లబ్ధిదారులను పలకరిస్తూ వారి అనుమతితో స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో తిరుమాని ధనంజయ, రేవు రాంబాబు, బస్వాని స్వామి, ఎ.వెంకట్రాజు, ఆర్.బాలకృష్ణ, ఇల్లింగి ఏసు, ఎ.శ్రీను, రేవు పూర్ణచంద్రరావు పాల్గన్నారు. అలాగే కొమరాడలో సర్పంచ్ రాట్నాల రామకృష్ణస్వామి, అనాకోడేరులో సర్పంచ్ జుత్తిగ కనకదుర్గా వర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు మైనపు వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ అల్లూరి రవికుమార్‌రాజులు జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**వీరవాసరంలో..**

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను మండల వ్యాప్తంగా గురువారం అత్యంత వేడుకగా ఆయా గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అంతా బాసటగా నిలవాలనికోరారు. వీరవాసరంతోపాటు రాయకుదురు, కొణితివాడ, మడు గు పోలవరం, నేలపోగుల, తోలేరు, అండలూరు, నవుదూరు, బలుసుగొయ్యలపాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లి వారి పాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, మత్స్యపురి మత్స్యపురిపాలెం ,తోకలపూడి, నందమూరి గరువు ,పెరికిపాలెం, బొబ్బనపల్లి, మెంటేపూడి తదితర గ్రామాల్లో కార్యక్రమాలను గ్రామ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, గడ్డం భారతి, చికెలే మంగతాయారు, పంజా ప్రసాదు, బీశెట్టి లక్ష్మి, నేతలు జ్ఞాన సుందర రాజు, గడ్డం భాస్కరరావు, పంజా జానకి రామయ్య పాల్గొన్నారు.

**పాలకోడేరులో..**

పాలకోడేరు: మండలంలో శుక్రవారం నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. పాలకోడేరులో మండల పరిషత్ భూపతిరాజు సత్యనారాయణ రాజు ( చంటి రాజు ) ఆధ్వర్యం లో వేంద్ర, వేంద్ర అగ్రహారం, కొండేపూడి, విస్సాకోడేరు, శృంగవృక్షం, మోగల్లు పాలకోడేరు, కుముధవల్లి, గొల్లలకోడేరు పెన్నాడ తదితర గ్రామాల్లో పలు కుటుంబాలను స్వయంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో చేకూరి నరేంద్ర రాజు, దెందుకూరి వెంకట రాజు, బొక్కా రాంబాబు, సచివాలయ కన్వీనర్లు కేసుబోయిన వెంకటేశ్వర రావు, పెన్మత్స సత్యనారాయణ రాజు, కడలి వెంకటపణికుమారి, వేగి రమణ, వేణు, రాంబాబు, పాల చిన్నా, శ్రీనివాస్ ఎం అనిల్ కుమార్, కిరణ్, కడలి లావణ్య, సర్పంచులు కడలి నాగేశ్వరి, కడలి విజయలక్ష్మి, బొల్లా శ్రీను, జంగం సూరిబాబు పాల్గొన్నారు.